
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 24 | మంగళవారం 27 జనవరి 2026 | పేజీలు : 4 | వెల : 3/-







## 'కొత్త లేబర్ కోడ్‌లతో'
# ఎన్నో ఉపయోగాలు

- అవగాహన కల్పించిన కేంద్రమంత్రి శోభా కరంద్లాజే
- నేటి నుంచి విజయవాడలో కార్మిక చట్టాలపై ప్రాంతీయ సదస్సు
- దక్షిణ ప్రాంతీయ కార్మిక, ఉపాధిశాఖ ఉన్నతాధికారుల సమావేశంలో పాల్గొన్న కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే
- అపోహలు తొలగించేందుకు అవగాహన:

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

కొత్త లేబర్ కోడ్‌ల ద్వారా ఏ రంగంలో పని చేసే కార్మికుడైనా కనీస వేతనం పొందగలరని కేంద్ర కార్మిక, ఉపాధిశాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే అన్నారు. కార్మిక చట్టాలు, ఇతర కీలక అంశాలపై నేటి నుంచి రెండు రోజుల పాటు విజయవాడలో ప్రాంతీయ సదస్సు నిర్వహిస్తున్నారు. తొలిరోజు కార్యక్రమంలో కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి శోభా కరంద్లాజే పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక సంస్కరణలు, కొత్త కార్మిక చట్టాల అమలు విధానం, కార్మికుల సంక్షేమం, పరిశ్రమల అభివృద్ధి, కేంద్రం-రాష్ట్రాల సమన్వయంపై ఈ సదస్సులో చర్చించారు. - మిగతా3లో

## నిర్లక్ష్యం వహిస్తే
# వేటు తప్పదు



- పనితీరు బాగోకపోతే పదవులు ఊడతాయి
- నేతలకు చంద్రబాబు వార్నింగ్
- పార్టీ కంటే ఏదీ ముఖ్యం కాదు..
- పదవులు పొందిన నేతల పనితీరుపై ప్రతి 3 నెలలకోసారి సమీక్ష
- జనసేన, బీజేపీలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని దిశానిర్దేశం
- అధికారాన్ని నిలబెట్టుకోవడం అందరి బాధ్యత అని నేతలకు సూచన
- గత ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై తీవ్ర విమర్శలు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

పార్టీ కంటే ఏదీ ముఖ్యం కాదని, ఏ నాయకుడైనా సరే నిర్లక్ష్యం వహించినా, వివాదాలు సృష్టించినా పక్కనబెట్టడానికి వెనుకాడబోనని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. అధికారం వచ్చిందన్న భావనతో ఎవరూ అలసత్వం ప్రదర్శించవద్దని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలని స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పార్లమెంట్ కమిటీల వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నేతలకు దిశానిర్దేశం చేస్తూ కీలక - మిగతా3లో



## యాసిడ్ దాడి నిందితుల ఆస్తులు ఎందుకు వేలం వేయకూడదు

- రాష్ట్రాలకు సుప్రీం ప్రశ్న
- బాధితులకు పునరావాసం, పరిహారం, చికిత్స వంటి వాటికోసం ఈ ఆస్తిని వాడుకోవచ్చు
- యాసిడ్ దాడి బాధితులకు కనీస పరిహారంగా అందిస్తున్న రూ.3 లక్షలు సరిపోవని వ్యాఖ్య
- ఈ పరిహారం పెంచేందుకు అవసరమైతే నిందితుల ఆస్తుల్ని జప్తు చేసి, వేలం ఎందుకు వేయకూడదో చెప్పాలని సూచన

## 'అధైర్యం వద్దు..
# మీకు అండగా నేను ఉన్నాను'



- నకిలీ మద్యం కేసులో అరెస్టై 83 రోజుల పాటు జైల్లో ఉండి ఇటీవలే జోగి రమేష్, రాము విడుదల
- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైఎస్సార్ సీసీ నేతలు, క్యాడర్‌కు భరోసా
- వైఎస్సార్సీపీ నాయకులు, క్యాడర్ ఎవరూ అక్రమ కేసులకు భయపడాల్సిన అవసరం లేదు
- ధీటుగా ఎదుర్కొందాం

## అంతా చంద్రబాబు
# సైనికులమే



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

టీడీపీలో కార్యకర్తలే అధినేతలుగా ఉంటారని, పార్టీలో యువతకు తగిన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉం దని ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్లమెంటరీ కమిటీల శిక్షణ తరగతుల కార్యక్రమంలో మంత్రి ప్రసంగిం చారు. అన్ని పదవుల్లో సామాజిక న్యాయం చేయాల్సిన బాధ్యత పార్టీపై ఉందన్నారు. మహిళలను - మిగతా3లో

**రాష్ట్రంలో రసవత్తరంగా జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోరు**

# మోగిన నగారా



## మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

- ఫిబ్రవరి 11న పోలింగ్, 13న కౌంటింగ్
- 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల
- తక్షణమే రాష్ట్రంలో అమల్లోకి ఎన్నికల కోడ్
- నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ
- ఫిబ్రవరి 16న మేయర్, డిప్యూటీ మేయర్, ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక

తెలంగాణ రాష్ట్రంలోని 7 కార్పొరేషన్లు, 116



## అనంతలో
## శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద
# స్వామీజీ పర్యటన

- రేపు అనంత వేదిక ప్రారంభోత్సవం
- అనంతకు చేరుకున్న శ్రీ శ్రీ శ్రీ విజయానంద తీర్థ స్వామీజీ
- మైసూర్ దత్త పీఠం మేనేజర్ రమేష్

**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 27**

మైసూర్ దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అనంతపురం జిల్లా పర్యటనకు రానున్నారు రేపు ఉదయం అనంతపురం నగరంలోని దత్త మందిరంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించనున్నారని మైసూర్ దత్త పీఠం మేనేజర్ రమేష్ తెలిపారు స్వామీజీ పర్యటనలో దత్త భక్తులందరూ పాల్గొని స్వామీజీ ఆశీస్సులు పొందాలని ఐదు రోజులపాటు స్వామీజీ భక్తులకు దర్శనం ఇస్తారని దత్తపీఠం మేనేజర్ రమేష్ అన్నారు స్వామీజీ తో పాటు శ్రీశ్రీశ్రీ విజయానంద తీర్థ స్వామీజీ కూడా రానున్నారని చిన్నస్వామి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు

శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ చేతుల మీదుగా అనంతపురం నగరవాసులకు అనంత వేదిక పేరుతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు దత్త పీఠం ఆధ్వర్యంలో - మిగతా2లో



# 'కొత్త లేబర్ కోడ్‌లతో' ఎన్నో ఉపయోగాలు

-మొదటిపేజీ తరువాయి

ఏపీ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఢిల్లీ, పుదుచ్చేరిలకు చెందిన కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు. కొత్త లేబర్ కోడ్‌లపై అవగాహన కల్పించారు. చట్టాల అమలులో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. కొత్త లేబర్ కోడ్‌ల అమలులో రాష్ట్రాలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. గతంలో ఐదేళ్లు పని చేస్తేనే గ్రాట్యుటీ వచ్చేదని, ఇప్పుడు ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగులకు ఒక ఏడాది పూర్తయ్యాకే లభిస్తుందని అన్నారు. ప్రతి కార్మికుడికి రాతపూర్వక నియామక పత్రం ఇవ్వడం తప్పనిసరి చేశామని, దీనివల్ల ఉద్యోగ భద్రత పెరుగుతుందని విజయవాడలో నిర్వహించిన దక్షిణ భారత ప్రాంతీయ కార్మిక, ఉపాధిశాఖ ఉన్నతాధికారుల సమావేశంలో ఆమె తెలిపారు.

'స్విగ్గీ, జొమాటో వంటి సంస్థల్లో పని చేసే గిగ్ వర్కర్లకు తగిన గుర్తింపు ఇవ్వడంతోపాటు తొలిసారి వారికి చట్టబద్ధమైన గుర్తింపు లభిస్తుంది. వారి కోసం సామాజిక భద్రతా నిధిని ఏర్పాటు చేస్తాం. మహిళలు తమ ఆమోదంతో నైట్ షిఫ్టుల్లో కూడా పని చేయవచ్చు. పని ప్రదేశాల్లో పూర్తి భద్రత ఏర్పాట్లు ఉంటాయి. 40 ఏళ్లు దాటిన కార్మికులకు యాజమాన్యాలు ఏటా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించాలి. సాధారణ పని గంటల కంటే ఎక్కువ పని చేస్తే రెట్టింపు వేతనం చెల్లించేలా ఈ కొత్త లేబర్ కోడ్‌లో మార్పులు చేశాం.' - శోభా కరంద్లాజే, కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి

కార్మిక రంగం భారత రాజ్యాంగం ప్రకారం ఉమ్మడి జాబితాలో ఉన్నందున, కేంద్రంతో పాటు రాష్ట్రాలు కూడా వీటిని అమలు చేయడంలో కీలక పాత్ర పోషించాలని మంత్రి శోభా కరంద్లాజే కోరారు. కేంద్ర కోడ్‌లకు అనుగుణంగా రాష్ట్రాలు తమ సొంత నిబంధనలను వెంటనే నోటిఫై చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ఈ-శ్రమ్ ఉద్యమ్ పోర్టల్‌లతో రాష్ట్ర డేటాను అనుసంధానించాలని దీనివల్ల వలస కార్మికులకు ఎక్కడైనా పథకాలు అందుతాయని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో అసంఘటిత రంగ కార్మికులు, గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. కార్మిక శాఖ అధికారులకు కొత్త చట్టాలపై శిక్షణ ఇవ్వాలని, వారు ఇకపై కేవలం తనిఖీ చేసేవారు కాదని, పరిశ్రమలకు మార్గనిర్దేశం చేసే 'ఫెసిలిటేటర్లు'గా వ్యవహరించాలని అన్నారు.




29 పాత కార్మిక చట్టాల రద్దు: లైసెన్సులు, రిజిస్ట్రేషన్ల కోసం ఒకే చోట దరఖాస్తు చేసుకునేలా సింగిల్ విండో విధానం డిజిటల్ వ్యవస్థ ద్వారా బలోపేతం చేయాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 29 పాత కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 2025 నవంబర్ 21 నుంచి తీసుకొచ్చిన నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను నవభారతావనికి ఓ గొప్ప వరంగా అభివర్ణించారు. కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత, వ్యాపార నిర్వహణను సులభతరం చేయడం లక్ష్యంగా ఈ సంస్కరణలు తీసుకొచ్చినట్లు తెలిపారు.

సదస్సులో పాల్గొన్న కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దక్షిణాది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, ఢిల్లీ ప్రతినిధులకు స్వాగతం పలికారు. కొత్త లేబర్ కోడ్‌లు చరిత్రాత్మక సంస్కరణలుగా మారనున్నాయని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. బ్రిటిష్ కాలం నాటి పాత చట్టాలకు స్వస్తి పలికి ఆధునిక చట్టాలకు శ్రీకారం చుట్టడం ఒక చారిత్రాత్మక అంశంగా పేర్కొన్నారు. మహిళా కార్మికుల రక్షణ, సమాన అవకాశాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, ఉపాధి అవకాశాల పెంపు, పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించడమే కొత్త లేబర్ కోడ్‌ల ప్రధాన లక్ష్యమని వివరించారు.

అపోహలు తొలగించేందుకు అవగాహన: సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత పాలన ద్వారా పారదర్శకత, వేగవంతమైన సేవలు, సులభమైన కంప్లయన్స్ సాధ్యమవుతాయని మంత్రి అన్నారు. మహిళల భాగస్వామ్యం పెంపు, పని ప్రదేశాల్లో భద్రత, సమాన అవకాశాల కల్పనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కొత్త కార్మిక చట్టాల అమలుకు ఐటీ ఆధారిత డిజిటల్ సిస్టమ్స్, ఆన్‌లైన్ మాడ్యూల్స్ కీలకమని చెప్పారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి వేగవంతమైన, పారదర్శకమైన గ్రీవెన్స్ రెడ్రెసల్ వ్యవస్థ అవసరమని పేర్కొన్నారు. కొత్త లేబర్ కోడ్‌లపై ఉన్న అపోహలను తొలగించేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు అవసరమని తెలిపారు. కార్మికులు, యజమానుల్లో నమ్మకం పెంపొందించేందుకు రాష్ట్రాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

# త్వరలో లోకేష్‌కు పట్టాభిషేకం




**విజయవాడ :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పట్టాభిషేకానికి ముహూర్తం రెడీ అయిందని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. ముఖ్యమంత్రి గా నారా లోకేశ్ ను వచ్చే ఏడాది చేయాలని అంతా సిద్ధం చేస్తున్నట్లు పార్టీలోనూ జోరుగా చర్చ జరుగుతుంది. ఇప్పటికే ఢిల్లీలోనూ ఈ మేరకు బీజేపీ కే?ంద్ర పెద్దలతో ఈ విషయం చర్చించినట్లు సోషల్ మీడియాలో పోస్టులు కనపడుతున్నాయి. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ భావినేతగా నారా లోకేశ్ ఇటు క్యాడర్ లోనూ, అటు నేతల్లోనూ ఫిక్సయిపోయారు. అయితే ముఖ్యమంత్రి పదవి చేపట్టే దెప్పుడు అన్న దానిపైనే జరుగుతున్న చర్చలు ఒక కొలిక్కి వచ్చినట్లు చెబుతున్నారు. ముందుగా ఉప ముఖ్యమంత్రి పదవి అన్న ప్రచారం జరిగినా దానిని కొట్టిపారేస్తూ ముఖ్యమంత్రి పదవి ఇవ్వడమే మంచిదన్న అభిప్రాయంలో నారా కుటుంబం ఉందని తెలిసింది.నారా లోకేశ్ పార్టీపైనా, ప్రభుత్వంపైన ఇప్పటికే పట్టు సంపాదించుకున్నారు. ఆయన విద్య, ఐటీ శాఖల మంత్రిగా ఉన్నప్పటికీ అన్ని శాఖల బాధ్యతను నారా లోకేశ్ పర్యవేక్షిస్తున్నారు. ఇక ఢిల్లీ స్థాయిలో చంద్రబాబు తో సమానంగా పర్యటిస్తూ కేంద్రమంత్రులను, బీజేపీ పెద్దలను తరచూ కలసి వస్తున్నారు. నారా లోకేశ్ ఎప్పటికైనా ఈ పదవి ఇవ్వడం తప్పదు. టీడీపీ క్యాడర్ అభిప్రాయం కూడా అదే. అయితే చంద్రబాబు నాయుడు ఈ టర్మ్ ముఖ్యమంత్రిగా చేసిన తర్వాత వచ్చే ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వస్తే అప్పుడు నారా లోకేశ్ ను ముఖ్యమంత్రిని చేద్దామని భావించినప్పటికీ కొన్ని కారణాలతో వచ్చే ఏడాది.. అంటే సార్వత్రిక ఎన్నికలకు రెండేళ్లకు ముందుగానే ముఖ్యమంత్రిగా నారా లోకేశ్ ను చేయాలని నారా కుటుంబం ఫిక్సయినట్లు వార్తలొస్తున్నాయి.తెలంగాణలో బీఆర్ఎస్ పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పటికీ కేటీఆర్ ముఖ్యమంత్రి కాలేదు. 2023 ఎన్నికల్లో పార్టీ ఓటమి పాలయింది. అందుకే ఈసారి నారా లోకేశ్ ను ముందుగానే ముఖ్యమంత్రిని చేసి ఎన్నికలకు వెళ్లాలన్న యోచనలో చంద్రబాబు కూడా ఉన్నారని తెలిసింది. చంద్రబాబు జాతీయ రాజకీయాల్లోకి వెళతారన్న ప్రచారం కూడా గత కొద్ది రోజులుగా జరుగుతుంది. అందుకే మంత్రి వర్గ సమావేశానికి ముందు టీడీపీకి చెందిన మంత్రులతోనూ, పార్లమెంటు సమావేశాలకు ముందు పార్లమెంటు సభ్యులతో నారా లోకేశ్ సమావేశమయి వారికి దిశానిర్దేశం చేయడం కూడా ఆ ఆలోచనల్లో భాగమేనని అంటున్నారు. ముందుగా మంత్రివర్గ విస్తరణ చేయడంతో పాటు జగన్ పాదయాత్ర ప్రారంభం కాకముందే నారా లోకేశ్ ను ముఖ్యమంత్రి పదవి పై కూర్చోబెట్టాలన్న నిర్ణయానికి వచ్చినట్లు బలంగా అమరావతిలోనూ టాక్ వినిపిస్తుంది. మరి ఇది ప్రచారమా? లేక నిజంగా జరుగుతుందా? అన్నది చూడాలంటే మరికొన్ని నెలలు వేచి చూడక తప్పదు.

## గుంభనంగా క్యాడర్

చంద్రబాబు నాయుడు పాలనలో కొన్ని లోపాలు జగన్ తనకు అనుకూలంగా మలచుకునే అవకాశాలున్నాయి. కానీ టీడీపీ నాయకత్వం లోపాలను సరిదిద్దుకునే ప్రయత్నం మాత్రం చేయడం లేదు. ఎమ్మెల్యేల అవినీతి ఆరోపణలతో పాటు పార్టీ కార్యకర్తలను పట్టించుకోకపోవడం కూడా ఈసారి టీడీపీకి అననుకూలత అని చెప్పాలి. చంద్రబాబు నాయుడు ప్రతి నియోజకవర్గంలో పర్యటనకు వెళ్లినప్పటికీ అక్కడ టీడీపీ నేతలతో సమావేశం అవుతున్నా.. తాను చెప్పదలచుకున్నది చెప్పి వచ్చేస్తున్నారు. అంతే తప్ప వారి బాధలను, కష్టాలను కూడా స్వయంగా అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. తాను చెప్పదలచుకున్న విషయాన్ని మాత్రం చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోతున్నారు.ఇక నారా లోకేశ్ కూడా క్యాడర్ ను పట్టించుకునే తీరిక.. సమయం ఆయనకు లేదు. కార్యకర్తలకు భరోసా ఉంటానని చెప్పిన లోకేశ్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. కనీసం టీడీపీ సోషల్ మీడియాలో కనిపించే నెగిటివ్ ఒపీనియన్ లను కూడా లోకేశ్ కు టీం చేర వేసే ప్రయత్నం చేయడం లేదు. దీంతో ఆల్ ఈజ్ వెల్ అన్న ఫీలింగ్ లో ఉన్నారు. కూటమిలోని మూడు పార్టీలు కలసి ఉంటే జగన్ ను సులువుగా ఓడించగలమన్న ధైర్యం మాత్రమే తండ్రీకొడుకుల్లో కనపడుతుంది తప్ప.. క్యాడర్ కష్టాలను పట్టించుకోవాలన్న ధ్యాస మాత్రం ఇసుమంతైనా పెట్టడం లేదు. అదేమంటే రాష్ట్రాభివృద్ధి కోసం అంటూ రాగాలు తీస్తున్నారు.దీంతో స్థానిక శాసనసభ్యులు కనీసం టీడీపీ శ్రేణులకు కూడా అందుబాటులో ఉండటం లేదు. స్థానిక నాయకత్వం వారి నుంచి ఏమి ఆశిస్తున్నారో తెలుసుకోవలసిన బాధ్యతను వారిద్దరిలో ఎవరో ఒకరు తీసుకోకపోతే పార్టీకి నష్టం వాటిల్లుతుంది. జగన్మోహన్ రెడ్డికి ఉన్న ఫిక్స్‌డ్ ఓటు బ్యాంక్‌ను కదిలించటం చాలా కష్టం. టీడీపీకి ఉన్న ఓటు బ్యాంక్‌ను కాపాడుకోవాలి, తటస్థ ఓటర్లను మెప్పించాలి. ప్రస్తుతం ఉన్న తీరులో టీడీపీ శ్రేణులే స్తబ్దుగా ఉన్నారు. చంద్రబాబు, లోకేశ్ లుపాలనలోనే మునిగిపోవటం టీడీపీకి నష్టం చేస్తుందేమో అన్న ఆందోళన టీడీపీని అభిమానించే వారిలో ఉన్నారు. ఏ ఏ వర్గాలు కూటమి ప్రభుత్వం పాలనపై అసంతృప్తిగా ఉన్నారన్న ప్రయత్నం చేయకపోగా.. సూపర్ సిక్స్ అమలు చేశామంటూ గొప్పలు చెప్పుకోవడం వల్ల నష్టం తప్ప లాభం ఏమీ ఉండదన్నది ఇప్పటికైనా పసుపు పార్టీ నాయకత్వం గుర్తించ గలిగితే కొంత నష్టనివారణ చేపట్టవచ్చు.

# అమరావతికి చట్టబద్ధత..



**అమరావతి :** అమరావతి రాజధాని కి చట్టబద్ధతపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ చట్టం చేయనున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు వరుసగా కేంద్ర మంత్రులతో సమావేశాలు కావడం.. టిడిపి తో పాటు కూటమి ఎంపీలకు కీలక సూచనలు చేయడం చూస్తుంటే మాత్రం బిల్లు పార్లమెంట్ లోకి వస్తుందని అర్థమవుతోంది. అయితే ఇప్పుడు ఆ 29 గ్రామాలను మాత్రమే కలిపి అమరావతిగా గుర్తిస్తారా? లేకుంటే పక్కన ఉన్న విజయవాడ, గుంటూరు నగరాలను కలుపుతూ గుర్తిస్తారా? అన్నది హాట్ టాపిక్ అవుతోంది. ఇప్పటికే అమరావతి అంటే మున్సిపాలిటీ కాదు అని.. అదో మహానగరం గా తీర్చిదిద్దుతామని చంద్రబాబు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కేంద్రం చట్టబద్ధత కల్పిస్తున్న దృష్ట్యా అమరావతిని మరింత విస్తృతపరచి గుర్తించాల్సిన అవసరం ఉంది. విజయవాడ తో పాటు గుంటూరు నగరాలను కలిపితేనే.. అమరావతి అనేది ఒక అద్భుతమైన నగరంగా ఆవిష్కృతం అయ్యే అవకాశాలు ఉన్నాయి.2014లో రాష్ట్ర విభజన జరిగింది. అందరి అభిప్రాయంతో అమరావతి రాజధానిని ఎంపిక చేశారు చంద్రబాబు. దాదాపు 50 వేల ఎకరాల వరకు సమీకరించి అమరావతి రాజధాని పనులను మొదలుపెట్టారు. ఇంతలోనే అధికార మార్పిడి జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. దీంతో అమరావతి నిర్వీర్యం అయింది. గత ఐదేళ్లపాటు అమరావతి రైతులు పడరాని పాట్లు పడ్డారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వారికి చుక్కలు చూపించింది. ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో అమరావతికి పునరుజ్జీవం వచ్చింది. అమరావతి రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి కూడా. అయితే ఇప్పటికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమరావతి రాజధానిపై విషం కక్కుతూనే ఉంది. దీంతో అమరావతికి చట్టబద్ధత తెస్తే కానీ తమకు శాంతి ఉండదని అమరావతి రైతులు కోరుతూ వచ్చారు. అందుకే ఏపీ విషయంలో ప్రత్యేక పరిగణలోకి తీసుకొని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది.అయితే కేవలం 29 పంచాయితీలను మాత్రమే అమరావతిగా గుర్తిస్తే ఎటువంటి ప్రయోజనం ఉండదు. ఇప్పటికే అదనపు భూసేకరణ చేపడుతున్నారు. చెంతనే విజయవాడ ఉంది. ఆపై గుంటూరు నగరం కూడా ఉంది. కృష్ణా,గుంటూరు, ఎన్టీఆర్ తో పాటు పరిసర జిల్లాల్లో కొన్ని ప్రాంతాలను అమరావతిలో చేర్చితే ఇదో మహానగరంగా, ప్రపంచ స్థాయి నగరంగా గుర్తించబడుతుంది. ఇప్పటికే అమరావతిలో నవ నగరాలు నిర్మించాలన్నది ప్రణాళిక. అందుకు తగ్గట్టు చంద్రబాబు నిర్మాణాలు చేపడుతున్నారు. ఇటువంటి తరుణంలో ఆ 29 పంచాయితీలకే అమరావతిని పరిమితం చేయడం ఎంత మాత్రం సుముఖత కాదు. అయితే అందుకే సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులతో పాటు ఎంపీలతో సమన్వయం చేసుకుంటున్నారు. అమరావతి రాజధానికి చట్టబద్ధత విషయంలో సానుకూలతలకు ప్రయత్నిస్తున్నారు. విస్తృత సంప్రదింపులు జరపాలని పార్టీ ఎంపీలకు సూచిస్తున్నారు. మొత్తానికైతే అమరావతి చట్టబద్ధత విషయంలో ఏం జరుగుతుంది అనే దానిపై అంతటా చర్చ నడుస్తోంది.

## నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు

-మొదటిపేజీ తరువాయి

వ్యాఖ్యలు చేశారు. "పార్టీలో పదవులు పొందిన వారి పనితీరును ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షిస్తాను. సరిగా పనిచేయకపోతే వారిని తప్పించి, మరొకరికి అవకాశం కల్పిస్తాను. పార్టీలో తీసుకొస్తున్న మార్పులకు అనుగుణంగా నేతలు, కార్యకర్తల్లో కూడా మార్పు రావాలి. వచ్చిన అధికారాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని చంద్రబాబు స్పష్టం చేశారు. పొలిటికల్ గవర్నెన్స్‌లో పార్లమెంట్ కమిటీలు కీలకమని, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు కూడా పార్లమెంట్ అధ్యక్షులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మిత్రపక్షాలైన జనసేన, బీజేపీలతో కలిసికట్టుగా పనిచేయాలని, 2024 ఎన్నికల్లో కూటమికి వచ్చిన ఓట్ల కంటే మరో పది ఓట్లు అదనంగా వచ్చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. వివాదాస్పద ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసి మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. "ప్రజల భూముల పట్టాదారు పాసుపుస్తకాలపై, పొలం సరిహద్దు రాళ్లపై కూడా వాళ్ల ఫొటోలు ముద్రించుకున్నారు. చరిత్రలో ఎప్పుడైనా ఇలా జరిగిందా? ప్రజల ఆస్తుల జుట్టు వాళ్ల చేతుల్లో పెట్టుకుని ఆడించాలని చూశారు. అందుకే ఆ లోపభూయిష్టమైన చట్టాన్ని రద్దు చేశాం. ఏడాదిలోగా మళ్లీ సర్వేలు చేసి, ఎలాంటి సమస్యలు లేని పట్టాదారు పుస్తకాలు అందిస్తాం" అని హామీ ఇచ్చారు. అమరావతి విషయంలో గత ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడిందని, ఇప్పుడు మళ్లీ తాము రాజధానికి జీవం పోశామని అన్నారు. అమరావతే ఏకైక రాజధాని అని స్పష్టం చేస్తూనే, అన్ని ప్రాంతాల అభివృద్ధి తమ ధ్యేయమని, కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని పునరుద్ఘాటించారు. భోగాపురం విమానాశ్రయంలో 500 ఎకరాలు కొట్టేయాలని చూశారని, పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడారని ఆరోపించారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేశారని ఎద్దేవా చేశారు.

### కార్యకర్తే అధినేత.. వారికి అండగా ఉండాలి

పార్టీలో కార్యకర్తే అధినేత అని, వారికి న్యాయం జరిగినప్పుడే పార్టీ శాశ్వతంగా ఉంటుందని చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లలో కార్యకర్తలు ఎన్నో కష్టాలు పడ్డారని, పసుపు జెండా కోసం రక్తం చిందించారని గుర్తుచేశారు. "ఏ పని జరిగినా కార్యకర్తలకు గుర్తింపు ఉండాలి. నాయకులెవరూ కేడర్‌ను విస్మరించవద్దు. వారితో నిరంతరం అనుసంధానమై ఉండాలి" అని ఎమ్మెల్యేలు, ఎంపీలకు సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. "మనం చేసే పనులు ఎంత ముఖ్యమో, మనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొట్టడం కూడా అంతే ముఖ్యం. సోషల్ మీడియాలోనే కాదు, మౌత్ టు మౌత్ పబ్లిసిటీతో ప్రజలకు వాస్తవాలు వివరించాలి," అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. సూపర్ 6 హామీలను సూపర్ హిట్ చేశామని, డీఎస్సీ, పోలీస్ ఉద్యోగాల భర్తీతో పాటు రోడ్ల మరమ్మతులు వేగవంతం చేశామని వివరించారు. రాబోయే అన్ని ఎన్నికల్లోనూ కూటమి గెలిచేలా ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకోవాలని కోరారు.

## అంతా చంద్రబాబు సైనికులమే

-మొదటిపేజీ తరువాయి

గౌరవించాలని, 33 శాతం పదవులు వారికి కేటాయించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలుస్తోందన్నారు మంత్రి. రైతులకు ఏ కష్టం వచ్చినా ముందుండి సహాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ అంటే కమిట్మెంట్ ఉన్నవారికే కమిటీల్లో బాధ్యతలు అప్పగించామని, 83 శాతం మంది కొత్తవారికి పార్లమెంటరీ కమిటీల్లో చోటు కల్పించామని మంత్రి వెల్లడించారు. పార్టీనే అందరికీ అధినాయకత్వం అని పేర్కొన్న లోకేష్.. సేనాధిపతి చంద్రబాబుకి తామందరం సైనికులమని చెప్పుకొచ్చారు. మడమ తిప్పటం, మాట మార్చటం తెలుగుదేశం రక్తంలోనే లేదన్నారు. చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు తీసుకురావాలని, గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో స్థాయికి చేరేలా సంస్కరణలు చేపట్టామని తెలిపారు. కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు యువతకు ప్రాధాన్యత అవసరమని చెప్పుకొచ్చారు. జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకు పదవుల్లో ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి లోకేశ్ వివరించారు.

## 'అధైర్యం వద్దు.. మీకు అండగా నేను ఉన్నాను'

**తాడేపల్లి:** అక్రమ కేసులకు భయపడాల్సిన అవసరం లేదని, తాను అండగా ఉంటానని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైఎస్సార్ సీసీ నేతలు, క్యాడర్‌కు భరోసా ఇచ్చారు. నకిలీ మద్యం కేసులో అరెస్టై 83 రోజుల పాటు జైల్లో ఉండి ఇటీవలే జోగి రమేష్, రాము విడుదలయ్యారు. ఈ నేపథ్యంలో మంగళవారం జోగి రమేష్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్‌తో భేటీ అయ్యారు. ఈ భేటీలో తమను, తమ కుటుంబాన్ని అక్రమ కేసులతో టీడీపీ ప్రభుత్వం ఇబ్బందిపెట్టిన తీరును జోగి సోదరులు వైఎస్ జగన్‌కు వివరించారు. వైఎస్సార్సీపీ నాయకులు, క్యాడర్ ఎవరూ అక్రమ కేసులకు భయపడాల్సిన అవసరం లేదని, ధీటుగా ఎదుర్కొందామని వైఎస్ జగన్ భరోసానిచ్చారు. పార్టీ లీగల్ సెల్ నుంచి అవసరమైన న్యాయ సహాయం అందుతుందన్నారు. ఈ సందర్భంగా జోగి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు తెలుసుకుని వారందరికీ వైఎస్ జగన్ ధైర్యం చెప్పారు.

## అనంతలో శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ పర్యటన

-మొదటిపేజీ తరువాయి

కమ్యూనిటీ హాల్ ని నిర్మించారు

అనంతపురం నగరంతో పాటు రాప్తాడు మండలంలోని జయలక్ష్మి పురం బొమ్మపర్తి నందు గణపతి సచ్చిదానంద స్వామీజీ ఐదు 5 రోజులపాటు పర్యటించనున్నారు రేపు అనంతపురంలో అనంత వేదిక ప్రారంభం అనంతరం గణపతి సచ్చిదానంద స్వామీజీ బొమ్మ పరిధిలో బసచేనున్నారు 29 30 31 వ తారీకు బొమ్మపర్తి జయలక్ష్మి పురంలో దత్త క్రియా యోగా తరగతులను శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ నిర్వహిస్తారు జిల్లాలోని దత్త భక్తులందరూ శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ శ్రీశ్రీశ్రీ విజయానంద తీర్థ స్వామీజీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మైసూర్ దత్తపీఠం మేనేజర్ రమేష్ అనంతపురం దత్త మందిరం ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ మెంబర్ నారాయణ శర్మ కోరారు

### అనంతకు చేరుకున్న శ్రీశ్రీశ్రీ శ్రీ విజయనంద తీర్థ స్వామీజీ

అనంతపురం నగరంలోని దత్త మందిరం కు దత్త పీఠాధిపతి చిన్న స్వామీజీ శ్రీశ్రీశ్రీ విజయానంద తీర్థ స్వామీజీ వారు చేరుకున్నారు స్వామీజీకి దత్త మందిర్ ట్రస్ట్ సభ్యులు శర్మ సూర్యనారాయణ రెడ్డి తదితరులు సభ్యులు భక్తులు ఘన స్వాగతం పలికారు రేపు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీతోపాటు అనేక ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఇతర కార్యక్రమాలలో శ్రీశ్రీశ్రీ విజయానంద తీర్థ స్వామీజీ వారు పాల్గొన్నారు పెద్ద ఎత్తున దత్త భక్తులు పాల్గొన్నారు

## ఏపీలో రాజ్యసభ రేస్ షురూ...

**అమరావతి :** ఏపీలో రాజ్యసభ ఎన్నికల సందడి మొదలైంది. ఈ ఏడాది జూన్ తో ఏపీకి చెందిన నలుగురు రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. అంతకంటే ముందే వారి స్థానంలో కొత్తవారి ఎన్నిక జరగనుంది. అయితే కూటమికి స్పష్టమైన బలం ఉండడంతో.. ఆ నాలుగు స్థానాలు కూటమి పార్టీలకే దక్కనున్నాయి. వైసిపి కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం కావడంతో ఆ పార్టీకి ఛాన్స్ లేదు. ఆ పార్టీ పోటీ చేయదు కూడా. ప్రస్తుతం వైసీపీకి ఏడుగురు ఎంపీలు ఉన్నారు రాజ్యసభలో. అయితే ముగ్గురు ఖాళీ కానుండడంతో నలుగురు సభ్యులు మిగలనున్నారు. అయితే కూటమి పార్టీలో మాత్రం చాలా మంది ఆశావహులు ఉన్నారు. ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు.ఈ ఏడాది జూన్లో ఏపీకి చెందిన నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన సానా సతీష్, వైసీపీకి చెందిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ నత్వాని పదవీ విరమణ చేయనున్నారు. వారి స్థానంలో కొత్త వారి ఎంపిక అనివార్యం. ఏడాది కిందట సాన సతీష్ టిడిపి తరఫున గెలవడంతో ఆయనకు రెన్యువల్ చేయనున్నారు. అయితే మిగతా మూడు స్థానాల్లో తెలుగుదేశం పార్టీ ఎన్ని స్థానాలను తీసుకుంటుంది? జనసేనకు ఎన్ని? బిజెపికి ఎన్ని? అనేది చర్చ నడుస్తోంది. అయితే మొత్తం నాలుగు ఎంపీ స్థానాల్లో టిడిపికి మూడు, జనసేనకు ఒకటి దక్కే అవకాశం ఉంది. ఎందుకంటే గతంలో జనసేనకు అవకాశం కల్పించలేదు. బిజెపి ఎక్కువ ఎంపీ

# అనంతను ప్రమాదరహిత జిల్లాగా చేయడమే లక్ష్యం

- రోడ్డు ప్రమాదాలు జరక్కుండా కఠిన చర్యలు
- ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడమే లక్ష్యంగాలి
- జిల్లా ఎస్పీ పి.జగదీష్
- జిల్లాలో ఈనెల 31 వరకు నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళిక






**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జనవరి 27** :అనంతపురం జిల్లాను ప్రమాదరహిత జిల్లాగా చేయాలన్నదే లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రజల్లో నిత్యం అవగాహన కల్పిస్తూ పోలీస్ శాఖ ముందుకెళుతున్నదని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ అన్నారు అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీసులతో పాటు మిగితా సంబంధిత ప్రభుత్వ విభాగాలు, ఎన్జీవోలు, ఎన్ సి సి, స్కూల్స్ , కాలేజీలు, అంబులెన్స్ యజమానులు, పెట్రోల్ బంకుల నిర్వాహకులు... షాపింగ్ మాల్స్, డ్రైవింగ్ స్కూల్స్ , వెహికల్ షో రూంలు, లోకల్ బాడీస్ , ట్రామా విభాగం, మీడియా, యూత్ వలంటీర్లు, బ్యుజినెస్ ఎస్టాబ్లిష్మెంట్స్ ,ఏపీఎస్ ఆర్టీసీ, తదితర విభాగాల అధికారులకు రోడ్డు సేఫ్టీ మిషన్ లో భాగంగా ఎవరెవరు ఏమి చేయాలో అవగాహన చేసిన జిల్లా ఎస్పీ జగదీష్ పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.. 37 వ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఈ రోడ్డు సేఫ్టీ మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈరోజు నుండీ 5 రోజుల పాటు జిల్లాలో రోడ్డు సేఫ్టీపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నాం. జిల్లా పరిధిలోని అన్ని రహదారులపై 34 బ్లాక్ స్పాట్స్ ... 27 యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలు ఉన్నాయి. గత మూడేళ్లలో ప్రమాదాలు చూస్తే 2025 లో బాగా తగ్గినప్పటికి చాలా మంది చనిపోయారు, క్షతగాత్రులుగా మిగిలారు. హెల్మెట్ / సీట్ బెల్టు వేసుకోకపోవడం, ఓవర్ స్పీడ్ , డ్రంకన్ డ్రైవ్ , రాంగ్ సైడ్ డ్రైవ్ , రాంగ్ పార్కింగ్ , మొబైల్ ఫోన్ డ్రైవింగ్, ప్రమాదాలకు కారణాలుగా గుర్తించడం జరిగింది. ఎక్కువ ప్రమాదాలు మధ్యహ్నం 3 నుండీ మధ్య రాత్రి 12 వరకు జరుగుతున్నాయి. ప్రధానంగా సాయంత్రం 6 గంటల నుండీ రాత్రి 9 గంటలలోపు ఎక్కువుగా జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో మనమందరం మేల్కోవాల్సి ఉంది. రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలి. అందరం చేయి చేయి కలుపుదాం. ప్రజల ప్రాణాలు కాపాడుదాం. ఎవ్వరూ ప్రమాదాలకు గురై రోడ్డున పడకుండా కృషి చేద్దాం.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన చేస్తూ తయారు చేసిన పోస్టర్లు ఆవిష్కరణ మరియు రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే దుష్పరిణామాలు, జాగ్రత్తలపై రూపొందించిన "ఓ అక్కజాగ్రత్త, ఓ అన్న జాగ్రత్త" పాట లాంఛనంగా రిలీజ్ చేసిన లిజిల్లా ఎస్పీ జగదీష్ ఈకార్యక్రమంలో ట్రైనీ ఐ.పి.ఎస్ అధికారి అశ్వని మణిదీప్ , అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఎస్ ఈ , ఆర్టీఓ సురేష్ నాయుడు, డిస్కవర్ అనంతపురం అనిల్ , ఆర్డీటి రాజశేఖర్ రెడ్డి, సి.ఐ లు విజయ భాస్కర్ గౌడ్ , వెంకటేష్ నాయక్ , షేక్ జాకీర్ , వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ , రాజేంద్రనాథ్ యాదవ్, జగదీష్ మరియు స్కూళ్లు కళాశాలల యజమానులు, డ్రైవింగ్ స్కూల్స్ నిర్వాహకులు, పెట్రోల్ పంప్ ఓనర్లు, వెహికల్ షోరూంల నిర్వాహకులు, నగరపాలక సంస్థ అధికారులు, ఏపీఎస్ ఆర్టీసి అధికారులు, షాపింగ్ మాల్స్ , యూత్ వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.




# లోకేష్ యువగళం పాదయాత్ర ద్వారానే
# రాష్ట్రం రాక్షస పాలన నుంచి విముక్తి పొందింది

- ఎంపీ కేశినేని శివనాథ్,
- 4వ డివిజన్ సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన





**అంకుశం ప్రతినిధి విజయవాడ జనవరి 27:** మంత్రి నారా లోకేష్ చేసిన పాదయాత్ర ద్వారా రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు జరిగిందని నారా లోకేష్ కోట్లాదిమంది ప్రజలతో నేరుగా కలిసి వారి సమస్యలు వినడం ద్వారా అన్ని వర్గాలకు న్యాయం జరిగిందనిరాష్ట్ర ప్రజలు రాక్షస పాలన నుంచి విముక్తి పొందినప్పటికీ, విజయవాడ నగర అభివృద్ధిని అడ్డుకునే అదే విధమైన అడ్డంకులు విజయవాడ మున్సిపల్ కౌన్సిలో ఇంకా కొనసాగుతున్నాయని ఎంపీ కేశినేని శివనాథ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తూర్పు నియోజకవర్గం 4వ డివిజన్ సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలో రూ.13 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, 4వ డివిజన్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ యువనేత మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు నేటితో మూడేళ్లు పూర్తవుతున్నాయని గుర్తు చేశారు. యువగళం పాదయాత్ర ద్వారానే రాష్ట్రం రాక్షస పాలన నుంచి విముక్తి పొందిందని, ఆ పాదయాత్రలో ప్రజల నుంచి నేరుగా తెలుసుకున్న సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి నారా లోకేష్‌కు విజయవాడ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

నగర అభివృద్ధికి సంబంధించిన కీలకమైన డీపీఆర్‌లను మున్సిపల్ కౌన్సిల్ తిరస్కరించడం దురదృష్టకరమన్నారు. విజయవాడ అభివృద్ధికి మున్సిపల్ కౌన్సిల్ అడ్డుగోడగా మారిందని విమర్శించారు. విజయవాడ నగరంలో త్రాగునీరు, డ్రైనేజీ, స్ట్రామ్ వాటర్ వంటి మౌలిక వసతుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, వీటికి శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర డీపీఆర్‌లు సిద్ధం చేస్తున్నామని ఎంపీ తెలిపారు. ఈ నెల 31వ తేదీలోపు డీపీఆర్‌లు అందుబాటులోకి రానున్నాయని, అవి అందిన వెంటనే నగరంలో నెలకొన్న ప్రధాన సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారాలు చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ వడ్లపట్ల గోపాలకృష్ణ, లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలక్ట్రీషియన్ డే సందర్బంగా ప్రయివేట్ విద్యుత్ కార్మికుల ఆధ్వర్యంలో అన్నదానం!



**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 27:** మంగళవారం ఎలక్ట్రీషియన్ డే సందర్భంగా ధర్మవరం ప్రైవేట్ విద్యుత్ కార్మికులు పలువురు ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో ధర్మవరం ఎలక్ట్రీషియన్స్ రామాంజనేయులు, జి. రవి, ఎస్. రాముడు, రాజు, పి. నాగరాజు, ఎస్. కాశీ, సి. మనోహర, ఏ. సూర్యనారాయణ అశోక్, హనీఫ్, రఫీ, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు

## బంగ్లాదేశ్ జైలు నుంచి 23 మంది భారత మత్స్యకారుల విడుదల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖకు చెందిన 9 మందితో సహా 23 మంది భారతీయ మత్స్యకారులు బంగ్లాదేశ్ జైలు నుంచి విడుదలయ్యారు. వీరు గత కొంతకాలంగా బాగేర్‌హాట్ జైలులో ఉంటున్నారు. జైలు అధికారులు ఈరోజు మధ్యాహ్నం 11 గంటలకు వారిని బంగ్లాదేశ్ కోస్ట్ గార్డుకు అప్పగించారు. ఈ సమయంలో భారత హైకమిషన్, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులు, పోలీసులు, జిల్లా పరిపాలన ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ హాజరయ్యారు. కోస్ట్ గార్డు సిబ్బంది విడుదలైన మత్స్యకారులను భారీ భద్రతతో మోంగ్లా సీపోర్ట్ కు తీసుకువెళ్లారు. గురువారం వారిని బంగ్లాదేశ్-భారత్ సముద్ర సరిహద్దు మధ్యలో ఇండియన్ కోస్ట్ గార్డుకు అప్పగించే అవకాశం ఉంది. అక్టోబర్ 2025లో ఈ మత్స్యకారులు బంగ్లాదేశ్ జలాల్లోకి ప్రవేశించడంతో ఆ దేశ అధికారులు వారిని అరెస్టు చేశారు. రెండు దశల్లో ఈ మత్స్యకారులు అరెస్టయ్యారు. బంగ్లాదేశ్ నావికాదళం

# తిరుమలలో రథ సప్తమి వేడుకలు విజయవంతం

- వాహన సేవలను వీక్షించిన దాదాపు 3.45లక్షల మందికి పైగా భక్తులు
- గ్యాలరీల్లోని భక్తులకు విరివిగా అన్న ప్రసాదాలు, పానీయాలు పంపిణీ
- ఏపీఎస్ఆర్టీసీ అద్భుతమైన సేవలు
- టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్



**అంకుశం న్యూస్ తిరుమల జనవరి 27:** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టీటీడీ బోర్డు సూచనలతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు, తిరుచానూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ద్వార దర్శనాలను విజయవంతం చేసినట్లుగానే ఈ ఏడాది జనవరి 25వ తేదిన రథ సప్తమి వేడుకలను కూడా టీటీడీ, జిల్లా, పోలీసు యంత్రాంగం, ఏపీఎస్ ఆర్టీసీ, శ్రీవారి సేవకుల సమిష్టి కృషితో అంగరంగవైభవంగా నిర్వహించామని టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ తెలియజేశారు. రథ సప్తమి వేడుకలు విజయవంతమవ్వడంతో మంగళవారం మధ్యాహ్నం ఆయన అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి తిరుమలలోని అన్నమయ్య భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో భక్తులకు టీటీడీ కల్పిస్తున్న సదుపాయాలను దృష్టిలో ఉంచుకుని గతంలో ఎన్నడూలేని విధంగా భక్తులు తిరుమలకు వస్తున్నారని చెప్పారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, భక్తుల నుండి సేకరించిన అభిప్రాయాలు, సలహాలు, సూచనలతో మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రథ సప్తమి రోజున నిర్విరామంగా కష్టపడిన అర్చక స్వాములు, వాహన బేరర్లు, శ్రీవారి సేవకులకు ధన్యవాదాలు తెలిపారు.- రథ సప్తమి వేడుకలను విజయవంతం చేసేందుకు సహకరించిన టీటీడీ, జిల్లా, పోలీసు, ఏపీఎస్ ఆర్టీసీ, శ్రీవారి సేవకులు, విశేష ప్రచారం కల్పించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు.

ఈ కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


## తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ వర్క్ షాప్ లో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు , ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి




**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 27:** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన పార్లమెంట్ కమిటీ సభ్యులకు నిర్వహించిన శిక్షణ తరగతుల కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు , ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి , ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారు పార్టీ బలోపేతం, విధి విధానాలపై పార్లమెంట్ కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం చంద్రబాబు నాయుడు గారు, మంత్రి నారా లోకేష్ లు నిర్వహించిన సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, ఉగ్రనరసింహ రెడ్డి మరియు సహచర జిల్లా అధ్యక్షులతో కలిసి పూల నాగరాజు పాల్గొన్నారు.

## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ !

- 11 మంది లబ్ధిదారులకు రూ.14.81 లక్షల చెక్కులు అందజేత



**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 27:** ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో రాష్ట్ర వైద్య & ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) కింద లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని 11 మంది లబ్ధిదారులకు సుమారు రూ.14 లక్షల 81 వేల 470 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ కగ్గోలు హరీష్ బాబు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ధర్మవరం నియోజకవర్గానికి చెందిన పేదలు, మధ్య తరగతి ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సమయంలో వారికి ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మానవీయ దృక్పథంతో పనిచేస్తోందని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యం పట్ల గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందేలా కృషి చేస్తున్నారని తెలిపారు.

## రెవిన్యూ శాఖలో ఉత్తమ అవార్డు గ్రహీతలను సన్మానించిన బైరెడ్డి, దారపనేని



**కనిగిరి జనవరి 27 అంకుశం న్యూస్ :** పామూరు మండల రెవెన్యూ శాఖలో ఉత్తమ సేవలందించిన పామూరు మండల తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు, ఆర్ ఐ శ్రీరామ్ అజయ్ కుమార్ లను మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి లు పట్టు వస్త్రంతో సన్మానించి అభినందనలు తెలిపారు. రెవిన్యూ కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో బైరెడ్డి, దారపనేని మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా స్థాయిలో తొలిసారిగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మండల ప్రజలకు వివిధ సేవలు అందించినందుకు గాను జిల్లా అధికారులు తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు, ఆర్ ఐ శ్రీరామ్ అజయ్ కుమార్ లకు జిల్లా అధికారులు వారికి ఉత్తమ పురస్కార అవార్డులు అందజేయడం హర్షించదగ్గ పరిణామం అని బైరెడ్డి, దారపనేని కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పురస్కారాలు అందుకోవాలని వారివురు ఆకాంక్షించారు. అదేవిధంగా పామూరు పట్టణ వీఆర్వో మండ్ల శ్రీనివాసులు, వీఆర్ఏ మెడ బలిమి రమేష్ లను అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోరుబోయిన గిడ్డయ్య యాదవ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించిన వైసీపి నాయకులు



**పోరుమామిళ్ల, జనవరి 27(అంకుశం పత్రిక):** పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని, టేకూరు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వైఎస్ఆర్సీపి నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి విభాగాన్ని, అత్యవసర చికిత్సకు సంబంధించిన పనితీరు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అలాగే మందుల కొరత గురించి కూడా ఆరా తీశారు. హార్ట్ ఎటాక్ ఇంజక్షన్ గురించి చాలామందికి తెలియక ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, దీని పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టి ప్రాణ దాతలు కావాలని అన్నారు. ఈ ఏమర్జెన్సీ ఇంజక్షన్ ఎల్ల వేళలా ఆసుపత్రిలో అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అందుబాటులో ఉన్నట్లు ప్రజలకు తెలియాలి అని వైఎస్ఆర్సీపి రాష్ట్ర డాక్టర్ల విభాగం కార్యదర్శి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. ఆసుపత్రిలో అందరూ కలిసి కట్టుగా విధులు నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ రాజశేఖర్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, జిల్లా అనుబంధ విభాగం నాయకులు పెసల గణేష్, చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి, సూరే ప్రసాద్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత తో సేవా గుణమును అలవర్చుకోవాలి.. యోగి ముక్తేశ్వరీ మాతాజీ.



**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 27:** ప్రతి ఒక్కరూ సేవా గుణమును అలవర్చుకోవాలని పరమపిత శ్రీ వెంకటరమణాచార్య గురువు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు యోగి ముక్తేశ్వరి మాతాజీ తెలిపారు. ఈ సందర్భంగా వారు వస్త్ర దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆగ్రో సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య,టీడీపీ పట్టణ అధ్యక్షులు పరిసే సుధాకర్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ 39 వ వార్డు ఇన్చార్జ్ కేత శ్రీనివాసులు ,వాసుదేవ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాతాజీ మాట్లాడుతూ వస్త్ర దానం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానముల కన్నా వస్త్ర దానం చాలా విశేషమని తెలిపారు. గత 13 సంవత్సరాలుగా ఈ సేవలను ప్రజలకు అంకితం చేశామని తెలిపారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించుట ఎందరికో ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, వైస్ చైర్మన్ అశోక్ కుమార్, కార్యదర్శి రామాంజనేయ చారి, ఉప కార్యదర్శి మల్లికార్జున, ట్రెజరర్ నాగభూషణ, శిష్య బృందం వారు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి, వైసిపీ అదినేత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని కలిసిన ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డివెంకట రామిరెడ్డి



**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 27:** వై సి పి అధినేత, మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని తాడేపల్లి లో వై సి పి కార్యాలయం లో కలిసి ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి కొంత సేపు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి తో మాట్లాడారు. పార్టీ అభ్యున్నతి కి అందరూ అంకిత భావం తో కృషి చేయాలని ఈ సందర్బంగా జగన్ పిలుపు నిచ్చినట్లు తెలిసింది.

# రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను ఉపయోగించుకొని స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు అభివృద్ధి చెందాలి

- : ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్

**అంకుశం న్యూస్ అనంతపురం, జనవరి 27 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో ఉన్న- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో అందించే శిక్షణలను ఉపయోగించుకొని స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు తమ వ్యాపారాలలో మరింత అభివృద్ధి చెందాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణుచరణ్ పిలుపునిచ్చారు. మంగళవారం అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో ఉన్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో వ్యాపారవేత్తలు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈలు) అభివృద్ధి లక్ష్యంగా వరల్డ్ బ్యాంక్ నిధులతో నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఇంచార్జి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి గారు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన్ ఫ్యామిలీ - వన్ ఎంట్రప్రెనర్ ఏర్పాటే లక్ష్యంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, అనంతపురము స్పోక్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, దీని ద్వారా స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలకు ఉపయోగపడే వేదికను ఉపయోగించుకొని తమ వ్యాపారాలలో అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద జీడీపీ (+ఞా) కలిగిన దేశమని, త్వరలోనే 3వ స్థానానికి చేరుకుంటుందని పేర్కొన్నారు. దేశంలో సంపద సృష్టి వేగంగా జరుగుతోందని, ఇది వ్యాపారవేత్తలకు గొప్ప అవకాశమన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న 5 రోజుల ఎంట్రప్రెన్యూర్‌షిప్ (వ్యాపారవేత్తలుగా ఎదిగే) శిక్షణా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. మీ ఆలోచనను ఒక వస్తువుగా మార్చి, అది మార్కెట్లోకి వెళ్లి విజయవంతం అయ్యే వరకు ప్రతి దశలోనూ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ మీకు అండగా ఉంటుందన్నారు. ఇది ప్రభుత్వంతో పాటు పరిశ్రమలు, విద్యాసంస్థలు మరియు పెట్టుబడిదారుల కలయికతో నడిచే ఒక ప్రైవేట్ ఇండస్ట్రీ డ్రివెన్ ఇన్స్టిట్యూట్ అని అన్నారు. వ్యాపారవేత్తలుగా మారాలనుకునే వారు ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని, ఈ 5 రోజుల శిక్షణను క్రమశిక్షణతో ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ డా.ఆర్.హఫీజ్ భాషా మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం జనవరి 27-31 తేదీ వరకు నిర్వహిస్తారని, దీనిని పూర్తిస్థాయిలో వినియోగించుకొని, వ్యాపార నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. శిక్షణ అనంతరం తమ వ్యాపార ఆలోచనలను సమర్పించాలని, ఉత్తమ ఆలోచనలను ఆర్.టి.ఐ.హెచ్ నిర్వహించ బోయే ఫ్యూచర్ ఫౌండర్స్ ప్రోగ్రామ్‌లో చేర్చుకుంటామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా యువతలో వ్యాపార దృక్పథం పెరగాలని, రాబోయే రోజుల్లో జిల్లా నుంచి మరిన్ని స్టార్టప్‌లు రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు. లిఇందులోభాగంగా అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ ఎస్కేయూ సీఈఓ డా. చంద్ర మౌళి వ్యాపార దృక్పథం (జుత్తీవజూతీవఅవబతీంష్ట్రఅజూ వీఱఅఎంవ్) పై ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చారు. వ్యాపారంలో విజయం సాధించాలంటే వినూత్న ఆలోచనలు, నిరంతర అధ్యయనం, సమస్యలపై పరిష్కార దృక్పథం అవసరమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డి-హబ్ వ్యవస్థాపకురాలు మరియు డబ్ల్యుఈ హబ్ మెంటర్ వసుంధర కొప్పుల, వేణు మోటార్స్ వ్యవస్థాపకులు డి.వేణుగోపాల్, ఎంఎస్ఎంఈ ప్రతినిధులు, 70 మంది ఎంటర్‌ప్రెన్యూర్లు మరియు వ్యాపార ఆశావహులు, తదితరులు పాల్గొన్నారు.






# గ్రూప్ -2 ఫలితాలను వెంటనే ప్రకటించి నిరుద్యోగులకు న్యాయం చేయండి.

- నిరుద్యోగ యువతను మోసం చేయడంలో జగన్,చంద్రబాబు ఇద్దరు ఒక్కటే.
- రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు, డా. పోతుల నాగరాజు

**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 27 :**గ్రూప్ 2 ఫలితాలు ఎలాంటి అవకతవకలు లేకుండా వెంటనే ప్రకటించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు పోతుల నాగరాజు డిమాండ్ చేశారు2023లో జారీ అయినా గ్రూప్ -2 నోటిఫికేషన్ ఇప్పటికి ఫలితాలను ప్రకటించ లేదు అంటే ఆంధ్రప్రదేశ్ లో పరిపాలన ఎలా ఉందో అర్థం అవుతుంది. కేవలం 905 ఉద్యోగాల కోసం విడుదల చేసిన ప్రకటన 25 నెలలు దాటినా ఫలితాలు ప్రకటించక పోవడానికి కారణం నాయకుల కుట్రలు, కుతంత్రాలు, అవినీతి, నిర్లక్ష్యం అన్ని కలగలసి నిరుద్యోగ యువత జీవితాలను నాశనం చేస్తున్నారు. అని పోతుల నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు




ఇది ఈ ప్రభుత్వంకు ఉన్న చిత్తశుద్ధి, దేశంలో ప్రతి సంవత్సరం ఖ్రూరాజ ద్వారా క్రమం తప్పకుండ పరీక్షలు నిర్వహించడం ఫలితాలు ప్రకటించడం జరుగుతుంది. కానీ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రాజకీయ లతో ముడిపడి అక్కడ అధికారులు అనేక అక్రమాలకు అలవాటు పడి రాష్ట్ర వ్యాప్తంగా చదువు కొన్న యువత జీవితాలతో చెలగాటం ఆడుచున్నారు. 2023 లో వెలువడిన నోటిఫికేషన్ ద్వారా ప్రిలిమ్స్ లో 4 లక్షలకు పైబడి పరీక్షలు రాస్తే తరువాత మెయిన్ అర్హత పొందిన వారు వారి విద్యా అర్హత సర్టిఫికెట్ ల పరిశీలన తరువాత కూడా ఫలితాలు ప్రకటించక పోవడానికి కారణం ఏంటి అనేది అర్హత సాధించిన వారిలో ఆందోళన కనిపిస్తుంది. ఎందుకంటే ఞూరాజ అంటేనే అవినీతికి, అక్రమాలకు, ఉద్యోగాలు అమ్మడానికి ఈ సంస్థ పని చేస్తున్నది అనే విదంగా ఇప్పటి వరకు జరిగిన సంఘటనలు గుర్తుకు చేసుకొని తీవ్ర గందరగోళంలో ఉద్యోగాలకు అర్హత సాధించిన వారి లో ఉంది. ఇలా ప్రభుత్వం నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటం ఆడడం మానుకొని రిజర్వేషన్ల ను సక్రమంగా అమలు చేసి, రోస్టర్ ప్రకారం వెంటనే ఫలితాలు ప్రకటించాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి, వ్యవస్థాపకులు పోతుల నాగరాజు డిమాండ్ చేశారు

# దేశం పార్టీ అరాచకాలపై పోరాడుదాం

- అక్రమ కేసులకి భయపడకండి అండగా ఉంటాం
- పార్టీ కమిటీలో నిజమైన కార్యకర్తలకే ప్రాధాన్యత
- మాజీ మంత్రి శైలజానాథ్ కార్యక్రమంలో హాజరైన అనంత వెంకట్రామిరెడ్డి విశ్వేశ్వర్ రెడ్డి నరేష్ కుమార్ రెడ్డి








**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 27 :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అరాచకాలు కొనసాగిస్తున్నదని వాటిపై పోరాడాలని వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానని ఆక్రమ కేసులకి ఎవరు భయపడద్దని పార్టీ అన్ని విధాలుగా తోడుగా ఉంటుందని మాజీ మంత్రి సింగనమల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ శైలజనాథ్ అన్నారు అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం వైయస్సార్సీపి కార్యకర్తల నాయకుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా మాజీ మంత్రి శైలజా నాథ్ మాట్లాడుతూ సింగల్ మాల నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కోసం అందరూ ఐకమత్యంగా కృషి చేయాలని రాబోవు రోజుల్లో పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు అన్ని విధాలుగా తోడుగా పదవులు లభిస్తాయని అన్ని కమిటీలలో పార్టీ కోసం పని చేసిన నాయకులకే అవకాశం కల్పిస్తామని శైలజానాథ్ అన్నారు జిల్లా పార్టీ అధ్యక్షులు అనంత వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైయస్ జగన్ ముఖ్యమంత్రి కావడానికి ఇప్పటినుంచే పార్టీ కార్యకర్తలు నాయకులు సమయత్వం కావాలని పార్టీ గెలుపు కోసం కృషి చేసే నాయకులకి కార్యకర్తలకి రాబోవు రోజుల్లో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ మంత్రి సాకే శైలజనాథ్ ఆధ్వర్యంలో గార్లదిన్నె మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి పార్టీ (గ్రామ- వార్డు స్థాయి కమిటీల) సంస్థాగత నిర్మాణ కార్యక్రమ సమావేశం నిర్వహించారు.

కార్యక్రమంలో అనంతపురం జిల్లా వైయస్సార్ సీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, తాడిపత్రి, ఉరవకొండ నియోజకవర్గాల సమన్వయకర్తలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి, పార్టీ సమన్వయ కమిటీ రాష్ట్ర కార్యదర్శి వజ్రా భాస్కర్ రెడ్డి, వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గువ్వల శ్రీకాంత్ రెడ్డి నార్పల సత్యనారాయణ రెడ్డి, పార్టీ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి, తదితరులు హాజరయ్యారు. సందర్భంగా పార్టీ శ్రేణులకు గ్రామ స్థాయి కమిటీల నియామకంపై వారు దిశానిర్దేశం చేశారు.

# ఉపాధి హామీ పనులను వెంటనే పూర్తి చేయండి








- కొత్త పనులు త్వరగా ప్రారంభం కావాలి..
- ఎమ్మెల్యే పరిటాల సునీత
- 3మండలాల అధికారులతో ఎమ్మెల్యే సునీత సమావేశం
- 55మందికి రూ.23 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 27:** రాప్తాడు నియోజకవర్గం లో ఏ ఒక్క గ్రామంలోఉపాధి హామీ కింద చేపట్టిన పనులు ఎక్కడా పెండింగ్ లో ఉండకూడదని వాటిని వెంటనే పూర్తి చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై ఆమె అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ డిఈ, ఏఈలు ఉపాధి హామీ అధికారులు పాల్గొన్నారు. అనంతపురం రూరల్, రాప్తాడు, ఆత్మకూరు మండలాల్లో ఇప్పటివరకు ఎన్ని పనులు జరుగుతున్నాయి. అవి ఎంతవరకు వచ్చాయన్న విషయాల గురించి ఆరా తీశారు. పెండింగ్ లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేసి మస్టర్లు క్లోజ్ చేయాలన్నారు. అలాగే కొత్త పనులు వెంటనే చేపట్టాలని సూచించారు. ఎక్కడా కూలీలకు ఇబ్బంది కలగకూడదని కొత్త పనులు వెంటనే ప్రారంభం కావాలన్నారు. గ్రామాల్లో ఉన్న పరిస్థితుల గురించి కూడా ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు....

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సునీత**

రాప్తాడు నియోజకవర్గంలో పలువురికి ఎమ్మెల్యే పరిటాల సునీత సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. మొత్తం ఆరు మండలాలకు సంబంధించి 55 మందికి గాను 23 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే సునీత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కష్ట సమయాల్లో ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు. ఇప్పటివరకు గతంలో ఎప్పుడూ లేనివిధంగా సీఎంఆర్ఎఫ్, ఎల్వోసీ కింద మొత్తం 7 కోట్ల 75 లక్షల రూపాయలు అందజేసినట్లు తెలిపారు. గతంలో ఎప్పుడూ ఇంత పెద్ద సాయం అందలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోగ్యం విషయంలో ఎలాంటి సాయం అడిగినా చేస్తున్నారన్నారు. ప్రజలు ఆరోగ్య విషయంలో ఎక్కడా ఇబ్బంది పడకూడదన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశం అని.. ఆయనకు రాప్తాడు నియోజకవర్గ ప్రజలు తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు...

## అనంతలో 8వ అనంతపురం షార్ట్ ఫిలిం ఫెస్టివల్ ఘనంగా ప్రారంభం

**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 27 :**అనంతపురం జిల్లా ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న షార్ట్ ఫిలిం ఫెస్టివల్ నిర్వహించడం అభినందనీయమని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల కళాకారులు






సోషల్ మీడియాలో మంచిగా రీల్స్ తీసేవారుకొంతమందిలో దాగి ఉన్న ప్రతి వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అనంతపురం రూరల్ సీఐ శేఖర్ అన్నారు. అనంతపురం నగరంలోని ఖమీ ఫంక్షన్ హాల్‌లో అనంతపురం షార్ట్ ఫిలిం ఫెస్టివల్ ఎనిమిదవ వార్షికోత్సవం ప్రారంభ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ సీఐ శేఖర్, డాక్టర్ సుప్రజ, రవికాంత్ రమణ, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీధర్ రావు, రవీంద్రనాథ్ రెడ్డి, ప్రొఫెసర్ సుధాకర్ బాబు, RTI హోన్నూరప్ప, తోట బాలన్న, నాగమల్లి ఓబులేసు తదితరులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అవగాహనలో భాగంగా "నిర్లక్ష్యం" అనే లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. అలాగే సమాచార హక్కుపై రూపొందించిన లఘు చిత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ, అనంత షార్ట్ ఫిలిం ఫెస్టివల్ 8వ వార్షికోత్సవానికి దాదాపు 150 లఘు చిత్రాలు వచ్చినట్లు తెలిపారు. వివిధ కేటగిరీల్లో 50 వరకు బెస్ట్ షార్ట్ ఫిలిం అవార్డులు అందజేయనున్నట్లు నిర్వాహకులు రషీద్ భాష (అనంతపురం ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు) మరియు సభ్యులు, యాంకర్ రమేష్ వెల్లడించారు. రెండు జిల్లాలకు చెందిన సోషల్ మీడియా తమ ప్రతిభను చాటుతున్న యూట్యూబర్ 20 మందికి, అత్యుత్తమ ప్రతిభ చూపించిన నటీనటులకు , సాంకేతిక నిపుణులకు 18 విభాగాల్లో ఈ నెల 31వ తేదీన అనంతపురం నగరంలోని రాంనగర్ 80 ఫీట్ రోడ్డులో ఉన్న రాజు గార్డెన్ నందు అవార్డు ఫంక్షన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లఘుచిత్ర నిర్మాతలు, దర్శకులు, నటీనటులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో ఖమీ ఫంక్షన్ హాల్ అధినేత మేహెరాజ్ హుస్సేన్, రైస్ మిల్ భాష, ఘంటసాల రామయ్య, రాక్స్ రామాంజి, ఇంజనీర్ రిటైర్డ్ సుధాకర్ బాబు, జిల్లావ్యాప్తంగా సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు తదితరులు పాల్గొన్నారు.

## బెజవాడ కనకదుర్గమ్మ ఆశీస్సులు ఆశీస్సులు రాష్ట్రంపై ఉండాలి

- కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ కేశినేని శివనాథ్
- కృష్ణ పుష్కరాల నాటికి ఇంద్రకీలాద్రిపై సకల సౌకర్యాలు సమకూర్చేందుకు కృషి

**అంకుశం న్యూస్ విజయవాడ జనవరి 27 :** రానున్న కేంద్ర బడ్జెట్ సమావేశాలలో రాష్ట్రానికి మేలు జరగాలని, నిధుల కేటాయింపు ఎక్కువగా జరగాలని, రాష్ట్రాభివృద్ధి పై ఆ జగజ్జనని అనుగ్రహం, ఆశీస్సులు వుండాలని ప్రార్థించినట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు.



ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం లో అమ్మవారిని మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్ తన తల్లి ప్రసునాంబ, భార్య జానకి లక్ష్మీతో కలిసి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ తో పాటు కుటుంబ సభ్యులకు ఆలయమర్యాదలతో వేద పండితులు, ఆలయ అధికారులు, ఆలయ బోర్డ్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. . దర్శనానంతరం ఎంపి కేశినేని శివనాథ్ కుటుంబ సభ్యులను వేద పండితులు ఆశీర్వదించి అమ్మవారి తీర్ధ ప్రసాదాలు అందజేయగా, ఆలయ అధికారులు అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మీడియా తో మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఇంద్రకీలాద్రిపై అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానన్నారు. రాబోయే కృష్ణ పుష్కరాల నాటికి ఇంద్రకీలాద్రిపై సకల సౌకర్యాలు సమకూరతాయన్నారు. ఇంద్రకీలాద్రి ఆలయం మరింతగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని తెలిపారు. రాష్ట్రంతో పాటు దేశం సుభిక్షంగా వుండటంతో పాటు అభివృద్ధి చెందాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకోవటం జరిగిందన్నారు.



ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం బోర్డు మెంబర్స్ బాడేటి ధర్మారావు, సుఖాసి సరిత, మన్నె కళావతి, తాగూర్ పద్మావతి, ప్రత్యేక ఆహ్వానితులు వెలగపూడి శంకర్ బాబు, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుఖాసి కిరణ్, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి యాదవ్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.వి.వి వెంకట రెడ్డి, ఆలయ సూపరింటెండెంట్ కే.శ్రీనివాసరావు (చందు) లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

- పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభలో రవీంద్రారెడ్డి

**.పోరుమామిళ్ల/కాశినాయన, జనవరి 27(అంకుశం పత్రిక):** కాశినాయన మండలం నరసాపురం గ్రామం లోని మోడల్ పాఠశాలలో మంగళవారం 10 వ తరగతి విద్యార్థులకోసం నిర్వహించిన వీడ్కోలు సభకు బద్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మెన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో దృఢ సంకల్పంతో పదవ తరగతి పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులై పాఠశాలకు తల్లిదండ్రులకు,ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏమాత్రం తీసిపోరని అన్నారు. ఎంతోమంది ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఉన్నత పదవుల్లో, ఉద్యోగాల్లో కొనసాగుతూ దేశం అభివృద్ధి వైపు పయనించేలా తమ వంతు కృషి చేస్తున్నారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను అభివృద్ధి వైపు నడిపించేందుకే మన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో నూతన ఒరవడులు సృష్టిస్తున్నారన్నారని రవీంద్రారెడ్డి అన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల పట్ల కూడా మక్కువ పెంచుకొని సాధన చేయాలన్నారు. క్రీడల సాధన వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ఆరోగ్యం పెంపొందుతాయని అన్నారు. క్రీడలు భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాయన్నారు. ప్రపంచకప్ సాధించడంలో ఇండియా క్రికెట్ టీమ్ లో భాగస్వామి అయిన మన కడప జిల్లాకు చెందిన శ్రీ చరణిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. మోడల్ స్కూల్ కు అవసరమైన మౌలిక వసతులను సమకూరుస్తామన్నారు. విద్యార్థుల కోసం సిసి రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ షఫీ, ప్రిన్సిపాల్ సౌజన్య, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పోలిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి,శంకర్, విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

